**Namasthe Telangana**

# టెట్‌లో గురుకుల టీచర్ల వెయిటేజీపై అస్పష్టత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఇతర గురుకుల పాఠశాలల్లో చేపట్టనున్న టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో టెట్‌లో అర్హత సాధించిన వారికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత రాలేదు. దీనిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు గురుకులాల సొసైటీ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉన్నది. విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి టెట్ మార్కుల వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయించారు. వచ్చే డీఎస్సీ నుంచే వెయిటేజీ విధానాన్ని అమలు పరచనున్నారు. కానీ గురుకులాల సొసైటీలు నుంచి స్పష్టత రావాలని, వారు కూడా సానుకూలంగా ఉండే అవకాశాలు ఉన్నాయని విద్యా శాఖ డైరెక్టర్ జీ కిషన్ తెలిపారు.